క్లుప్తంగా

పారదర్శకంగా గొర్రెల కొనుగోలు

పెద్దకొత్తపల్లి: పారదర్శకంగా గొర్రెలు కొనుగోలు చేసినట్లు మాజీ జెడ్పీటీసీ వెంకటయ్య అన్నారు. బుధవారం మండల కేంద్రంలో పశువైద్యాధికారి మధుకు వినతిపత్రం అందజేసి మాట్లాడారు. మాజీ మంత్రి కృష్ణారావు అనుచరులు ఉద్దేశపూర్వకంగా గొర్రెల కాపరులను తప్పుదోవ పట్టించేందుకు అసత్య ప్రచారాలు చేస్తున్నారని వివరించారు. పశువైద్యాధికారి సమక్షంలోనే నెల్లూరు జిల్లాలో గొర్రెల కాపరులను తీసుకెళ్లి గొర్రెలను కొనుగోలు చేసినట్లు పేర్కొన్నారు. గతంలో అక్రమాలకు పాల్పడిన వారే అబద్ధాలు ప్రచారాలు చేస్తున్నారన్నారు. కార్యక్రమంలో నాగరాజు, కృష్ణయ్య, దండు మాసయ్య, మోరె మల్లయ్య, మల్లయ్య, కురుమూర్తి తదితరులు ఉన్నారు.

బాధిత కుటుంబానికి ఆర్థికసాయం

కల్వకుర్తిరూరల్: మండలంలోని పంజుగూల గ్రామానికి చెందిన ఆశ కార్యకర్త యాదమ్మ బుధవారం మృతిచెందింది. విషయం తెలుసుకున్న హెల్త్ అసిస్టెంట్ చంద్రశేఖర్‌గౌడ్ రూ.5 వేలు, ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ రూ.3 వేలు బాధిత కుటుంబసభ్యులకు అందజేశారు.

కల్వకుర్తి: పట్టణంలోని వాసవీనగర్ కాలనీకి చెందిన శంకరాచారి మూడు రోజుల కిందట మృతిచెందాడు. బుధవారం మృతుడి కుటుంబాన్ని మున్సిపాల్ చైర్మన్ ఎడ్మసత్యం పరామర్శించారు. ఎడ్మ కిష్టారెడ్డి మెమోరియల్ ఫౌండేషన్ ద్వారా రూ.10 వేలు ఆర్థిక సాయం అందజేశారు. మున్సిపల్ మాజీ చైర్మన్ శ్రీశైలం, పీఏసీఎస్ చైర్మన్ జనార్దన్‌రెడ్డి ఉన్నారు.

తాడూరు: మండల కేంద్రానికి చెందిన లక్ష్మి అనారోగ్యంతో మృతి చెందింది. బుధవారం బీజేపీ నియోజక వర్గ ఇన్‌చార్జ్ ఎన్ దిలీపాచారి మృతురాలి కుటుంబాన్ని పరామర్శించి రూ.5 వేలు ఆర్థిక సాయం అందించారు.

మహిళా రిజర్వేషన్ బిల్లుపై హర్షం

మన్ననూర్: కేంద్రం ప్రభుత్వం పార్లమెంట్‌లో మహిళా రిజర్వేషన్ బిల్లును ప్రవేశపెట్టిడంపై రాష్ట్ర ఆర్యవైశ్య సంఘం రీజనల్ చైర్మన్ సత్యనారాయణ, ఎగ్జిక్యూటివ్ మెంబర్ వెంకటరమణలు బుధవారం ఓ ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు. ఆర్యవైశ్యులలోని మహిళలకు కూడా సమాన అవకాశాలు కల్పించే దిశగా విభజన చేయాలని కోరారు.

స్వచ్ఛత ఈ సేవపై అవగాహన

తాడూరు: మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాల ఆవరణలో స్వచ్ఛత ఈ సేవ పక్షోత్సవాల సందర్భంగా బుధవారం అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులకు వ్యాసరచన, డ్రాయింగ్ పోటీలను నిర్వహించారు. అనంతరం ఎంపీ లక్ష్మణ్ నాయక్ మాట్లాడుతూ పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి పవన్‌కుమార్, హెచ్‌ఎం ఆనందర్, ఉపాధ్యాయులు నవీన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కృష్ణా జలాలతో పాదాభిషేకం

మన్ననూర్: పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టు కృష్ణాజలాలతో స్థానిక వేణుగోపాల స్వామి పాదాలకు గ్రామస్తులతో కలిసి సర్పంచ్ నేనావత్ శ్రీరాం అభిషేకం నిర్వహించారు. బుధవారం ఆలయంలో కుంకుమార్చన, ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో నాయకులు రవిందర్‌రెడ్డి, సత్యనారాయణ, బాలస్వామి, మహేందర్‌రెగౌడ్, నిరంజన్, లింగయ్య, పర్వతాలు, జనార్దన్, పురుషోత్తం, జోగిరాం, గోపాల్‌రెడ్డి, తిరుపతి పాల్గొన్నారు.

జాగ్రత్తలతో అగ్ని ప్రమాదాల నివారణ

కల్వకుర్తి టౌన్: జాగ్రత్తలతో అగ్నిప్రమాదాలు నివారించవచ్చని కల్వకుర్తి ఇండియన్ గ్యాస్ ఏజెన్సీ మేనేజర్ రాకేష్ అన్నారు. బుధవారం పట్టణంలోని నేతాజీ భవనంలో మహిళలకు సేఫ్టీ క్లినిక్‌లో భాగంగా సిలిండర్ వాడకంపై నిర్వాహకులు అవగాహన కల్పించారు. అగ్ని ప్రమాదాలు సంభవించినప్పుడు ఎలాంటి చర్యలు తీసుకోవాలి, మంటలను ఎలా అదుపు చేయాలో ప్రత్యక్షంగా చూయించారు. ఏదైనా ప్రమాదాలకు గురైన వెంటనే గ్యాస్ ఏజెన్సీ లేదా దగ్గరలోని అగ్నిమాపక కేంద్రానికి సమాచారం ఇవ్వాలని సూచించారు. కార్యక్రమంలో గ్యాస్ ఏజెన్సీ సిబ్బంది శ్రీకాంత్, గణేష్, శ్రీను, శ్రీశైలం, బాలయ్య, శ్రీను, నరేందర్, శివ, చారి, మహిళలు పాల్గొన్నారు.

అంగన్‌వాడీ టీచర్ల రాస్తారోకో



సమస్యలు పరిష్కరించాలని కోరుతూ జిల్లా వ్యాప్తంగా అంగన్‌వాడీ టీచర్లు చేపట్టిన చేపట్టిన నిరవధిక సమ్మె బుధవారం నాటికి 10వ రోజుకు చేరింది. ఇందులో భాగంగా ఆయా మండల కేంద్రాల్లో వినూత్నంగా నిరసన తెలిపారు. కల్వకుర్తిలో రాస్తారోకో చేపట్టారు. సీఐటీయూ, కాంగ్రెస్, బీఎస్పీ నాయకులు వారికి మద్దతు ప్రకటించారు.

–సాక్షి, నెట్‌వర్క్

భక్తిశ్రద్ధలతో గణనాథుడికి పూజలు



ఉప్పునుంతలలో..



సంతబజార్‌లోని విశ్వ ఫ్రెండ్స్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయకుడి ఎదుట నిర్వాహకులు

కందనూలు: వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకొని బుధవారం జిల్లాకేంద్రంలో నవరాత్రుల పూజలు వైభవంగా కొనసాగుతున్నాయి. జిల్లా కేంద్రంలోని సంత బజార్‌లో విశ్వ ఫ్రెండ్స్, హౌసింగ్ బోర్డు కాలనీలో రెబల్ యూత్ వీర శివాజీ యూత్, మైల్‌స్టోన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణనాథులను భక్తులు దర్శించుకొన్నారు. మూడు రోజుల పూజల అనంతరం కొన్ని గణనాథులను నిర్వాహకులు కేసరి సముద్రం చెరువులో నిజ్జనం చేశారు.

కల్వకుర్తిరూరల్: గణేశ్ మండలపాల ఎదుట భక్తిగీతాలకు అనుగుణంగా నృత్యాలు చేశారు. మహిళలు బొడ్డెమ్మ, బతుకమ్మ ఆడారు. పట్టణంలో ఇందిరానగర్ రోడ్డు నెంబర్ 4లో మున్సిపల్ చైర్మన్ ఎడ్మ సత్యం వినాయకుడికి ప్రత్యేక పూజలు చేసి అన్నదానం చేశారు.

దోమలపెంట: స్థానిక శివాలయం ఎదుట ఏర్పాటు చేసిన వినాయక మండలపం వద్ద దాత కటకం వెంకటేష్ సహకారంతో అన్నదానం చేశారు.

తాడూరు: మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాల సమీపంలో కొలువుదీరిన ఫౌంటేన్ గణేశుడికి కాంగ్రెస్ నాయకుడు కూచకుళ్ల రాజేష్‌రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు

అచ్చంపేట రూరల్: పట్టణంలోని వినాయక మండపాల్లో ప్రభుత్వ విప్ గువ్వల బాలరాజు బుధవారం పూజలు చేశారు. అలాగే వివిధ పార్టీల నాయకులు వంశీకృష్ణ, సతీష్‌మాదిగ, శ్రీకాంత్ భీమ, నాగార్జున్ తదితరులు అన్నదాన కార్యక్రమాల్లో పాల్గొన్నారు. మహేంద్రనగర్ కాలనీలో శివపార్వతి యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఢమరుకం నమూనాలోని వినాయక మండపం ఆకట్టుకుంటుంది.

కోడేరు: మండల కేంద్రమైన కోడేరుతో పాటు రేకులపల్లి, ఎత్తం, నర్సాయిపల్లి, తాగూరు తండా, రాజాపూర్, నార్యనాయక్ తండా, ఒప్పితండా తదితర గ్రామాల్లో వెలిసిన గణనాథుల మండపాలకు అబ్దుల్ కలాం ఫౌండేషన్ చైర్మన్ సింగోటం రామన్న గణనాథుడిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించి ఒక్కొక్క మండపానికి రూ.5వేల విరాళంగా అందజేశారు.

బిజినేపల్లి: మండలంలోని పాలెం రచ్చకట్ట ఎదుట మహా గణపతికి ఆ ప్రాంతానికి చెందిన చిన్నారులు ప్రత్యేక పూజలు నిర్వహించారు.

లింగాల: పాఠశాలల్లో, వసతి గృహాలలో వినాయకుడికి ప్రతిమ ఎదుట విద్యార్థులు ఉత్సాహంగా గడిపారు.

ఉప్పునుంతల: మండల పరిధిలోని గ్రామాల్లో వీధివీధినా గణనాథుల సందడి నెలకొంది.

వర్గీకరణ చేసేవరకు పోరాడుతాం

పెంట్లవెల్లి: వర్గీకరణ చేసేవరకు పోరాడుతామని ఎమ్మార్పీఎస్ కొల్లాపూర్ అసెంబ్లీ ఇన్‌చార్జ్ వడ్డెమాన్‌రాములు అన్నారు. మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న దీక్షలో ఆయన పాల్గొని మాట్లాడారు. పార్లమెంట్, అసెంబ్లీలో ఎస్సీ వర్గీకరణ బిల్లు ప్రవేశపెట్టి ఆమోదం తెలపాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

చెక్కు పంపిణీ

కల్వకుర్తి: మండలంలోని ఎల్లికల్ గ్రామానికి చెందిన కుమార్‌కు రూ.2.50 లక్షలు సీఎం రిలీఫ్ ఫండ్ నుంచి మంజూరయ్యాయి. ఈ మేరకు బుధవారం క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్ బాధితుడి చెక్కు అందజేశారు. మున్సిపల్ చైర్మన్ ఎడ్మసత్యం, వెల్దండ జెడ్పీటీసీ విజితారెడ్డి, వెల్దండ సర్పంచ్ భూపతిరెడ్డి తదితరులు ఉన్నారు.

బహుజన మహిళలకు ప్రాధాన్యం ఇవ్వాలి

కల్వకుర్తిరూరల్: కేంద్ర ప్రభుత్వం చట్ట సభలలో మహిళలకు 33 శాతం రిజర్వేషన్‌లు అమలు చేస్తూ తీసుకువచ్చిన మహిళా బిల్లులో బహుజన మహిళలకు వాటా ఇవ్వాలని జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు పెద్దయ్యయాదవ్ డిమాండ్ చేశారు. బుధవారం సాయంత్రం కల్వకుర్తిలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. 33 శాతం మహిళా కోటాలో ఓబీసీ మహిళలకు వాటా ఇవ్వకుండ అగ్రకుల మహిళలకు పూర్తిగా అవకాశం ఇవ్వడం రాజ్యాంగ విరుద్ధమన్నారు. సమావేశంలో మల్లేష్‌గౌడ్, మధుకాంత్ తదితరులు పాల్గొన్నారు.

ఐలమ్మ విగ్రహ ఏర్పాటుకు భూమి పూజ



ఉప్పునుంతల: మండల కేంద్రంలో వీరవనిత చాకలి ఐలమ్మ విగ్రహం ఏర్పాటు కోసం బుధవారం రజక సంఘం ఆధ్వర్యంలో భూమి పూజ నిర్వహించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు కట్టా అనంతరెడ్డి, శేఖర్‌గౌడ్, రజక సంఘం నాయకులు కృష్ణయ్య, తిర్పతయ్య, జంగయ్య, నాగయ్య, శివ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థుల ఆరోగ్యంపై శ్రద్ధ

లింగాల: విద్యార్థుల ఆరోగ్యంపై శ్రద్ధ తీసుకుంటున్నట్లు సీహెచ్‌సీ వైద్యాధికారులు శివశంకర్, ప్రశాంత్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని బాలికల గిరిజన ఆశ్రమ పాఠశాలను వారు సందర్శించారు. పారిశుద్ధ్యంపై సూచనలు, సలహాలు ఇచ్చారు. పరిసరాలను శుభ్రంగా ఉంచాలని, తాగునీరు కలుషితం కాకుండా జాగ్రత్తలు పాటించాలని నిర్వాహకులకు సూచించారు. దోమల నివారణకు చర్యలు చేపట్టాలన్నారు. కార్యక్రమంలో హెచ్‌ఎం మాసమ్మ, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

బైరాపూర్‌లో వైద్య శిబిరం



వెల్దండ: మండలంలోని బైరాపూర్‌లో బుధవారం పల్లె దవాఖాన ఆధ్వర్యంలో మెగా వైద్య శిబిరం నిర్వహించారు. వైద్యుడు సాయిపవన్ నాయక్ 80 మంది గ్రామస్తులకు బీపీ, షుగర్ తదితర పరీక్షలు నిర్వహించి మందులను పంపిణీ చేశారు. సర్పంచ్ దార్ల కుమార్, ఉపసర్పంచ్ రమేష్‌గౌడ్, గోపాల్‌నాయక్, వైద్య సిబ్బంది జానకీ, పద్మ, చంద్రకళ, యాదమ్మ, జూమ్మని, జముక, లక్ష్మి, లక్ష్మమ్మ, కళమ్మ తదితరులు ఉన్నారు.

బీఆర్‌ఎస్ కార్యకర్త సస్పెన్షన్

నాగర్‌కర్నూల్: బీఆర్‌ఎస్ కార్యకర్త కార్తీక్‌ను సస్పెండ్ చేసినట్లు ఆ పార్టీ పట్టణ అధ్యక్షుడు బాదం రమేష్ బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. చట్ట వ్యతిరేక చర్యలకు పాల్పడినందుకు సస్పెండ్ చేసినట్లు పేర్కొన్నారు.

హిందీ దివస్ ముగింపు వేడుకలు



ఉప్పునుంతల: మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బుధవారం హిందీ దివస్ సప్తాహిక సమారోహ ముగింపు వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు ఉపన్యాసం, చిత్రలేఖనం, పాటల పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. ఈసందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో వక్తలు మాట్లాడుతూ.. జాతి సమైక్యతకు, సమగ్రత కోసం ఎంతగానో తోడ్పాటునందించే హిందీ భాషను ప్రాథమిక స్థాయి నుంచి అమలుచేయాలని కోరారు. హిందీ ఉపాధ్యాయుడు కమలేకర్ నాగేశ్వర్‌రావును సన్మానించి అభినందించారు. కార్యక్రమంలో హెచ్‌ఎం హన్మంత్‌రెడ్డి, ఉపాధ్యాయులు, లక్ష్మారావు, శ్రీనివాసమూర్తి, శ్యాంసుందర్‌గౌడ్, అనురాధ, అనసూయ, కల్పన, చంద్రశేఖర్, అజ్మతుల్లా విద్యార్థులు పాల్గొన్నారు.

పండ్లతోటలపై అవగాహన కల్పించాలి



చారకొండ: గ్రామాల్లో రైతులకు పండ్ల తోటల పెంపకంపై అవగాహన కల్పించాలని ఎంపీడీఓ జయసుధ పంచాయతీ కార్యదర్శులకు సూచించారు. బుధవారం మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో అభివృద్ధి పనులు, గ్రామాల వారిగా పెండింగ్ పనులపై పంచాయతీ కార్యదర్శులతో సమీక్షించారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ మాట్లాడుతూ గ్రామాల్లో నర్సరీ, హర్టికల్చర్‌పై ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు. పండ్ల తోటలు సాగు చేసేందుకు ఆసక్తి ఉన్న రైతుల నుంచి దరఖాస్తులు స్వీకరించాలని కోరారు. జంగయ్య, ఎంపీఓ వెంకటేష్, వ్యవసాయ అధికారి చిన్న హుస్సేన్, పంచాయతీ కార్యదర్శులు, ఏఈఓలు, ఉపాధి అధికారులు ఉన్నారు.

సమస్యలు పరిష్కరించాలి



కల్వకుర్తి టౌన్: సమస్యలు పరిష్కరించాలని కోరుతూ వైద్య విధాన పరిషత్‌లో విధులు నిర్వర్తిస్తున్న ఉద్యోగులు సీహెచ్‌సీ సూపరింటెండెంట్ శివరాంకు వినతిపత్రం అందజేశారు. బుధవారం సూపరింటెండెంట్ కార్యాలయంలో వారు కలిసి సమస్యలను విన్నవించారు. వారం రోజుల పాటు అటెండెన్స్ సమయంలో నల్లబ్యాడ్జీలు ధరించి విధులు నిర్వర్తిస్తామని వివరించారు. సమస్యలు పరిష్కరించకుంటే అక్టోబర్ 10వ తేదీ నుంచి విడతల వారీగా నిరసన కార్యక్రమాలు చేపడుతామన్నారు. సీహెచ్‌సీ రెగ్యులర్, ఔట్‌సోర్సింగ్, కాంట్రాక్టు సిబ్బంది పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్ నుంచి కాంగ్రెస్‌లోకి



ఉప్పునుంతల: మండలంలోని పూర్యానాయక్ తండా, కృష్ణపురం గ్రామాలకు చెందిన పలువురు బీఆర్‌ఎస్ నాయకులు, కార్యకర్తలు బుధవారం మాజీ ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. పూర్యానాయక్‌తండాలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాజీ ఎమ్మెల్యే పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. కాంగ్రెస్‌లో చేరిన వారిలో ముగ్గురు వార్డుమెంబర్లు ఖాసీం, పూర్యానాయక్, రంజాన్, అజ్మీర్, మాజీ సర్పంచ్ బామిని, దేవ్యలి, లక్ష్మణ్, తిర్పతి, వెంకట్‌రెడ్డి, జైపాల్‌రెడ్డి, రవి బక్కయ్య తదితరులు ఉన్నారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు కట్టా అనంతరెడ్డి, వీరయ్య, శేఖర్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

నేడు హోమియో వైద్య శిబిరం

బిజినేపల్లి: మండలంలోని లట్టుపల్లి పీహెచ్‌సీ ఆధ్వర్యంలో మంగనూర్ గ్రామ పంచాయతీ ఆవరణలో గురువారం హోమియో వైద్య శిబిరం నిర్వహిస్తునట్లు పీహెచ్‌సీ మెడికల్ ఆఫీసర్ శ్రీకాంత్ బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు.

బాల్య వివాహాలు నిర్మూలిద్దాం

అమ్రాబాద్: బాల్య వివాహాలను నిర్మూలన అందరి బాధ్యత అని కోనేరు సంస్థ కోఆర్డినేటర్ నవీన్‌కుమార్ అన్నారు. బుధవారం కోనేరు సంస్థ ఆధ్వర్యంలో మండలకేంద్రంలోని ఎస్సీ కాలనీలో బాల్యవివాహాలు, బాలికల అక్రమరవాణాపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో చంద్రకళ ఉన్నారు.

ఎరువుల దుకాణాల పరిశీలన



నాగర్‌కర్నూల్‌రూరల్: మండలంలోని వివిధ ఎరువుల దుకాణాలను వ్యవసాయ అధికారులు బుధవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయా దుకాణాలలో స్టాక్ రిజిస్టర్లు, ఎరువులను పరిశీలించారు. కార్యక్రమంలో ఏఓ నర్మద, ఏఈఓలు పాల్గొన్నారు.

బహుమతుల ప్రదానం

పెంట్లవెల్లి: మండల కేంద్రంలోని బాలుర జెడ్పీహెచ్‌ఎస్‌లో విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ఈ మేరకు పాఠశాలలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఎంపీఓ భరత్ విజేతలకు బహుమతులు అందజేశారు. అనంతరం ఎంపీఓ మాట్లాడుతూ తడి, పొడ చెత్తలపై విద్యార్థులు తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలని సూచించారు. హెచ్‌ఎం బలరాంకృష్ణారావు, విద్యార్థులు పాల్గొన్నారు.

తహసీల్దార్‌కు వినతి

నాగర్‌కర్నూల్‌రూరల్: ఆశవర్కర్ల సమస్యలు పరిష్కరించాలని సీఐటీయూ నాయకురాలు చంద్రకళ కోరారు. ఈ మేరకు జిల్లా కేంద్రంలో సీఐటీయూ ఆధ్వర్యంలో తహసీల్దార్ పురుషోత్తంకు వినతిపత్రం అందజేశారు. సువర్ణ, లక్ష్మి, జయశ్రీ, వెంకటమ్మ పాల్గొన్నారు.

అతిథి అధ్యాపకుల నిరసన

బల్మూర్: అతిథి అధ్యాపకుల సమస్యలను పరిష్కరించాలని, సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని అతిథి అధ్యాపకులు డిమాండ్ చేశారు. బుధవారం కొండనాగుల ఉమామహేశ్వరి డిగ్రీ కళాశాల అధ్యాపకులు నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు. ప్రిన్సిపాల్‌కు డిమాండ్లతో కూడిన వినతిపత్రం అందజేశారు. అతిథి అధ్యాపకులు కృష్ణగోపాల్, మల్లయ్య, గాయత్రి, గోపాల్, కిరణ్‌కుమార్ పాల్గొన్నారు.

భోజన కార్మికుల వేతనాలు చెల్లించాలి



తాడూరు: ప్రభుత్వ పాఠశాలలో పనిచేస్తున్న మధ్యాహ్న బోజన కార్మికులకు పెండింగ్‌లో ఉన్న వేతనాలను వెంటనే చెల్లించాలని కేవీపీఎస్ నాయకుడు కాశన్న డిమాండ్ చేశారు. బుధవారం మండల కేంద్రంలోని ఎమ్మార్సీ కార్యాలయ గేట్‌కు వినతి పత్రం అందజేసి నిరసన తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఏడాది గడుస్తున్న పెంచిన వేతనం రూ.2000 వేలు ఇవ్వడం లేదని వాపోయారు. భోజన కార్మికులపై విద్యాధికారుల పెత్తనం సరికాదన్నారు. కార్యక్రమంలో కార్మికులు రాజేశ్వరి, కృష్ణవేణి, అలివేలమ్మ, శశికళ తదితరులు పాల్గొన్నారు.

నేడు క్రీడా పోటీలు

కొల్లాపూర్: పట్టణంలోని మినీ స్టేడియంలో గురువారం పాఠశాలల విద్యార్థులకు డివిజన్ స్థాయి క్రీడా పోటీలు నిర్వహించనునట్లు వ్యాయామ ఉపాధ్యాయులు శ్రీనివాసరావు, రంగినేని శ్రీధర్ పేర్కొన్నారు. ఈ మేరకు బుధవారం పాఠశాల ఆవరణాన్ని వారు పరిశీలించారు. పోటీలను ఎమ్మెల్యే హర్షవర్ధన్‌రెడ్డి ప్రారంభిస్తారని వారు తెలిపారు. రాధాకృష్ణ, రామన్‌గౌడ్ తదితరులున్నారు.

పల్లెల ప్రగతికి ప్రభుత్వం పెద్దపీట



పంచాయతీ భవనాన్ని ప్రారంభిస్తున్న ప్రభుత్వ విప్ గువ్వల బాలరాజు

అచ్చంపేట రూరల్: పల్లెల ప్రగతికి ప్రభుత్వ పెద్దపీట వేస్తోందని ప్రభుత్వ విప్ గువ్వల బాలరాజు అన్నారు. బుధవారం మండలంలోని చేదురుబావితండాలో రూ. 20 లక్షల వ్యయంతో నూతనంగా నిర్మించిన గ్రామ పంచాయతీ భవనాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. తండాలను గ్రామ పంచాయతీలుగా ఏర్పాటు చేసిన ఘటన బీఆర్‌ఎస్ ప్రభుత్వానికే దక్కుతుందన్నారు. అనంతరం పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సీఎం రిలీఫ్ ఫండ్‌చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు. కార్యక్రమంలో రైతుబంధు సమితి జిల్లా అధ్యక్షుడు మనోహర్, జెడ్పీటీసీ మంత్రియానాయక్, రాజేశ్వర్‌రెడ్డి, లోక్యానాయక్, తులసీరాం, పర్వతాలు, లాల్యానాయక్, బాలు పాల్గొన్నారు.

హామీల అమలులో బీఆర్‌ఎస్ విఫలం



తెలకపల్లి: హామీల అమలులో బీఆర్‌ఎస్ విఫలం అయ్యిందని బీఎస్పీ అసెంబ్లీ ఇన్‌చార్జ్ కొత్తపల్లి కుమార్ అన్నారు. బుధవారం మండలంలోని దాసుపల్లిలో గ్రామ మహిళలతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డబుల్‌బెడ్రూం ఇళ్లు, దళితులకు 3 ఎకరాల భూమి, లక్ష ఉద్యోగాల హామీ ఏమైందని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. అర్హులందరికి సంక్షేమ పథకాలు మంజూరు చేయాలన్నారు. అనంతరం గ్రామ పంచాయతీ కార్యదర్శికి వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో బీఎస్పీ జిల్లా ఇన్‌చార్జ్ అంతటి నాగన్న, నాయకులు పృథ్వీరాజు, కల్యాణ్, శివశంకర్, బాలనాగులు, రాజేష్, శ్రీధర్, మధు తదితరులు పాల్గొన్నారు.

హామీలు నెరవేర్చాలి



కోడేరు: కేంద్ర ప్రభుత్వం రైతు సంఘాలకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి శ్రీనివాసులు డిమాండ్ చేశారు. బుధవారం మండల కేంద్రంలో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. రైతు రుణమాఫీ చేయాలని, పంటలకు కనీస మద్దతు ధర ఇవ్వాలన్నారు. రైతులపై పెట్టిన కేసులను వెంటనే ఎత్తివేయాలన్నారు. కార్యక్రమంలో బాల్‌రెడ్డి, బాలపీరు, రమేష్, మాలిక్, శివశంకర్, సత్యం పాల్గొన్నారు.

డీటీడీఓను సస్పెండ్ చేయాలి



మన్ననూర్: స్థానిక గిరిజన ఆశ్రమ పాఠశాలలో ఫుడ్ పాయిజన్‌తో 200 మంది విద్యార్థులు అస్వస్థతకు గురికావడానికి కారణమైన డీటీడీఓ కమలాకర్‌రెడ్డిని సస్పెండ్ చేయాలని బీజేపీ అచ్చంపేట ఇన్‌చార్జ్ సతీష్ మాదిగ డిమాండ్ చేశారు. బుధవారం పార్టీ నాయకులతో కలిసి మన్ననూర్‌లోని గిరిజన ఆశ్రమ పాఠశాల, వసతి గృహాన్ని ఆయన సందర్శించారు. సమస్య గల కారణాలను ఉపాధ్యాయులను అడిగి తెలుసుకున్నారు. సమీపంలోనే ఉన్న ఐటీడీఏ కార్యాలయ పరిసరాలను పరిశీలించిన అనంతరం స్థానిక విలేకర్లతో మాట్లాడారు. డీటీడీఓ పర్యవేక్షణ లేకపోవడంతోనే వసతి గృహంలో ఫుడ్‌పాయిజన్ ఘటన చోటుచేసుకుందన్నారు. కారకులైన అధికారులను తక్షణమే సస్పెండ్ చేయాలని లేని పక్షంలో విద్యార్థుల తల్లిదండ్రులతో కలిసి పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడుతామని హెచ్చరించారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు గోలి రాజు, నాయకులు రమేష్, రాజేందర్ గౌడ్, ప్రశాంత్‌గౌడ్, సతీష్, ప్రభాకర్, అభిలాష్, నాని పాల్గొన్నారు.

అధ్యక్షుడికి సన్మానం



వెల్దండ: మండలంలోని బొల్లంపల్లి గ్రామానికి చెందిన జక్కుల చిన్న జంగయ్య జియాగుడా కమేళ యాదవ మోండేదార్ అసోసియేషన్ అధ్యక్షునిగా ఎన్నికయ్యారు. ఈ మేరకు మండల కేంద్రంలో బుధవారం సింగిల్‌విండో వైస్ చైర్మన్ సంజీవ్‌కుమార్‌యాదవ్ జంగయ్యను సన్మానించారు. పెద్దయ్యయాదవ్, రాజుయాదవ్, రమేష్‌యాదవ్, అంజి మాస్టర్, యాదయ్య, శ్రీనివాస్, శివ, రవీందర్, కొండల్, మల్లేష్, తదితరులు ఉన్నారు.

డీఎస్సీ నోటిఫికేషన్‌లో ఉర్దూ మీడియం రోస్టర్ మార్చాలి

కందనూలు: ప్రభుత్వం ప్రకటించిన డీఎస్సీ నోటిఫికేషన్‌లో ఉర్దూ మీడియం టీచర్ పోస్టులకు సంబంధించిన రోస్టర్లో మార్పులు చేయాలని డీఎస్సీ అభ్యర్థులు బుధవారం జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్‌లో కలెక్టర్ ఉదయ్‌కుమార్, డీఈఓ గోవిందరాజులకు వేర్వేరుగా కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా అభ్యర్థులు మాట్లాడుతూ ఉర్దూ మీడియంలో ఖాళీగా ఉన్న పోస్టులను ముస్లిం అభ్యర్థులకే కేటాయించాలని కోరారు. ఉర్దూ మీడియం ఖాళీ పోస్టులు ఎస్సీ, ఎస్టీ, బీసీలకు రిజర్వ్ చేయటం సరికాదన్నారు. నాగర్ కర్నూల్ జిల్లాలో మొత్తం 10 పోస్టులు ఖాళీ చూపించగా అందులో 4 ఎస్జీటీ పోస్టులు బీసీ-డీ(నాన్ మైముస్లిం వర్గాలు), 6 స్కూల్ అసిస్టెంట్ పోస్టులు అన్ని కేటగిరీల వారికి కేటాయించారన్నారు. రోస్టర్ ప్రకారం చేసినా 4 ఎస్జీటీ పోస్టుల్లో ఒక్క పోస్టు కూడా బీసీఈ క్యాటగిరికి కానీ, ముస్లిం మైనార్టీ జనరల్ కు గానీ కేటాయించకపోవడం అన్యాయమన్నారు. అసలు ఉర్దూ మాధ్యమంలో చదవని క్యాటగిరి వారికి రిజర్వ్ చేయడంలో ఆంతర్యం ఏమిటని అధికారులను ప్రశ్నించారు. నాన్ ముస్లిం మైనార్టీ కేటగిరీలకు పోస్టులు కేటాయించడం సరి కాదన్నారు. కార్యక్రమంలో మసీదుల కమిటీ మాజీ అధ్యక్షుడు ఖాజా కుతుబుద్దీన్, అల్ ఖైర్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రతినిధులు హమీద్, గులాం అహ్మద్, నాగర్ కర్నూలు జిల్లాలోని సెకండరీ గ్రేడ్, స్కూల్ అసిస్టెంట్ ఉర్దూ మీడియం టీచర్ అభ్యర్థులు పాల్గొన్నారు.

పశువుల సంత వేలం రద్దు



హాజరైన మున్సిపల్ సిబ్బంది

అచ్చంపేట రూరల్: మున్సిపాలిటీ పాలకవర్గం ఆదాయ వనరులపై దృష్టి పెట్టి ప్రతి శనివారం పశువులు, గొర్రెలు, మేకల సంతను నిర్వహిస్తున్నారు. ఆశించిన స్థాయిలో ఆదరణ రావడంతో మార్చి 29న అచ్చంపేటలో మొదటి సారి నిర్వహించిన పశువులు, మేకలు, గొర్రెల సంత వేలం పాట రూ. 48.25లక్షలకు అత్యధిక ధర పలికింది. మండలంలోని ఘనపూర్‌కు చెందిన సతీష్‌యాదవ్ వర్గం వేలం పాట దక్కించుకుంది. అప్పటి నుంచి ఇప్పటి వరకు సంత నిర్వహణ బాధ్యతలు తీసుకున్నారు. కాగా నిబంధనల ప్రకారం పూర్తి స్థాయిలో బకాయి డబ్బులు చెల్లించకపోవడంతో టెండర్‌ను తిరిగి బుధవారం మున్సిపల్ కార్యాలయంలో చైర్మన్ నర్సింహగౌడ్ అధ్యక్షతన ఆరు నెలల కోసం వేలం పాట నిర్వహించారు. గట్టుచప్పుడు కాకుండా తిరిగి వేలం నిర్వహించడం సరైంది కాదని కౌన్సిలర్ గౌరీశంకర్ వాగ్వివాదానికి దిగారు. పాత టెండర్ దారుడి నుంచి పూర్తి స్థాయిలో డబ్బులు వసూలు చేయాలని పట్టుబట్టారు. అయినప్పటికీ వేలం కొనసాగించారు. వేలం పాటలో కేవలం ఇద్దరు వ్యక్తులు మాత్రమే పాల్గొనడం, అది కూడా గత టెండర్ దారుడి వర్గానికి చెందిన వారే కావడం పలు అనుమానాలకు తావిచ్చింది. వేలం పాటలో తిర్పతయ్య రూ. 9.20లక్షలు, శ్యామలయ్య రూ. 9.25లక్షలు మాత్రమే పాట పాడారు. అనుకున్న స్థాయిలో వేలం పాట పాడకపోవడంతో రద్దు చేశారు. తిరిగి ఈనెల 27న వేలం నిర్వహించనున్నామని మున్సిపల్ చైర్మన్ నర్సింహగౌడ్ తెలిపారు. మేనేజర్ అనిత, మధు, ఖాన్, కౌన్సిలర్లు రమేష్‌రావు, సోమ్లానాయక్ పాల్గొన్నారు.